---

## చూడ జూడ మాణిక్యాలు చుక్కలవలె నున్నవి

ప: చూడ జూడ మాణిక్యాలు చుక్కలవలె నున్నవి యీడులేని కన్ను లవె యినచంద్రులు

చ: కంటి గంటి వాడె వాడె ఘనమైన ముత్యాల కంటమాల లవే పదకములు

నవె మింటి పొడపై నట్టిమించు గిరీటం బదె జంటల వెలుగు శంఖచక్రా లవె

చ: మొక్కు మొక్కు వాడె వాడె ముందరనే వున్నాడు చెక్కు లవే నగవుతో జిగిమో

మదె పుక్కిట లోకము లవె భుజ కీర్తులును నవె చక్కనమ్మ అలమేలుజవరా లదె

చ: ముంగైమురాలును నవె మొల కఠారును నదె బంగరు నిగ్గుల వన్నె పచ్చబట్టదె

యింగిత మెరిగి వేంకటేశు డిదె కన్నులకు ముంగిటి నిధానమైన మూలభూత మదే

www.telugulyrics.org



Contributed By: Somayajulu Sistla